నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
బుధవారం | డిసెంబర్ 27, 2023 | www.navatelangana.com

నేడు ప్రజాపాలనపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్ మండలానికి సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు,అంగన్వాడి వర్కర్లకు, ఆశా వర్కర్లకు,ప్రజా పాలన టీం సభ్యులకు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో మధ్యాహ్నం2.గంలకు ప్రజా పాలనపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మండల ఎంపీడీవో రూపేందర్ రెడ్డి ప్రకటనలు తెలిపారు..కావున అధికారులు ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారి కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- మిడ్జిల్

మిడ్జిల్ మండలంలోని మున్ననూరు గ్రామానికి చెందిన సంబు బాలమణి (80) గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతోనికి గురైంది. ఇంట్లోనే ఉండేది ఆరోగ్య పరిస్థితి రోజురోజుకు క్షీణిస్తూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. బాలమణి మృతి చెందిందని స్థానిక సర్పంచి జంగయ్య జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో అంత్యక్రియలకు 5000 రూపాయలను ఆర్థిక సాయం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం ఆల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపినట్లు సర్పంచి తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదబాద్ గ్రామ శివారులో కడీలు, ఇనుపకంచ ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన సూతరి చెన్నకేశవులు గత కొన్ని రోజులు క్రితం పొలంలో కడీలు పాతి,ఇనుపకంచ వేసుకున్నాడు. ఇంతకుముందు భూమి గొడవలు ఉండడంతో గొండ్యల గ్రామానికి చెందిన ఫకీరి శ్రీనివాసులు, మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన సూతరి వెంకటేష్ లు ఇద్దరుకలిసి ఎవరు లేని సమయంలో పొలంలో పాతిన కడీలు,ఇనుపకంచ ధ్వంసం చేసినట్లు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.

28 నుంచి ప్రజా పాలన

నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 28 నుండి జనవరి ఆరో తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు ఆయా గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు తెలిపారు .బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో మూడు టీములుగా ఏర్పాటై శ్రీనివాసరెడ్డి తహసీల్దార్ ఎంపీడీవో కృష్ణారావు ఎంపీఓ విజయ కుమారిఆయా కేటాయించిన గ్రామాలలో పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలిపారు. అన్ని గ్రామాల ప్రజలు ప్రజా పలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేయాలని కోరారు.

వాహనాలకు వేలం పాట

నవ తెలంగాణ - ఆత్మకూరు

వనపర్తి జిల్లా ఆత్మకూర్ నందు వివిధ కేసులలో పట్టుబడిన రెండు కార్లు ,మూడు ద్విచక్ర వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 28, గురువారం నాడు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆసక్తిగలవారు గురువారంనాడు ఉదయం 11 గంటలకు ఆత్మకూరు పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ కు వచ్చి ధరావత్తుగా 5000 రూపాయలు చెల్లించి వేలంపాటలో పాల్గొని వాహనాలను దక్కించుకోగలరని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బాలరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు కానిస్టేబుల్ అభ్యర్థుల వినతి



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లాలోని కానిస్టేబుల్ అభ్యర్థులు కొందరు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. జీవో నెంబర్ 46 రద్దు గురించి వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 46ను రద్దు చేయాలని అభ్యర్థుల కోరగా, ఈ జీవో విషయమై అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని, సానుకూలంగానే ఉందని వ్వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ -ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో సోమవారం రాత్రి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంబించారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కల్లుగీత రాష్ట్ర చైర్మన్ నాగరాజ్ గౌడ్, వనపర్తి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు తులసిరాజు ,మాజీ జెడ్పిటిసి బాలకిస్టన్న,మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆత్మకూరు మండల సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంకల్పయాత్ర



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోనీ తిప్పుడం పల్లి గ్రామంలో మంగళవారం భారత్ వికాసిత్ సంకల్పయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ పథకాల గురించి ఎల్ఈడి తెరపై ప్రజలకు వివరించడం జరిగింది. అదేవిధంగా రైతులకు మందులు పిచికారి చేయడాన్నిడ్రోన్ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వైద్య వ్యవసాయ వివిధ శాఖల సిబ్బంది గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీ పథకాలు

నవతెలంగాణ వనపర్తి



రాష్ట్రంలోని అర్హులందరికీ ఆరు గ్యారెంటీ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలాలు, మున్సిపాలిటీల గ్రామ పంచాయతీలో ఉన్న అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు ఈనెల 28 నుండి ప్రతి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన వారందరినీ గుర్తించడం జరుగుతుందని తెలిపారు. వార్డుల్లో గ్రామాలలో ఉన్న అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుందని ఆయన తెలిపారు.

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

హన్వాడ : పొగ మంచు వల్ల తాండూర్ డిపోకు చెందిన బస్సు ఉదయం అదుపుతప్పింది తాండూర్ డిపోకు చెందిన బస్సు 60 మంది ప్రయాణికులతో మహబూబ్నగర్ వైపు వెళ్తుండగా ఇబ్రహీంబాద్ గ్రామ సమీపంలో హైవే రోడ్డు పనులు జరుగుతున్నాయి పొగ మంచు వల్ల డ్రైవర్ కు కనిపించకపోవడంతో అదుపుతప్పింది డ్రైవర్ చాకచక్యంతో బస్సులు నిలిపివేశారు వెంటనే ప్రయాణికులను కిందికి దించారు ఈ సంఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు ప్రస్తుతం పొగ మంచు అధికంగా ఉండడం వల్ల వాహనదారులు జాగ్రత్త వహించాలని పలువురు కోరుతున్నారు.



పాలమూరు పార్లమెంట్ బరిలో ఎవరో

- విజయమే లక్ష్యంగా వ్యూహరచన
- కాంగ్రెస్,బీఆర్ఎస్ ,బీజేపీలు గట్టి పోటీ
- మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు దక్కించుకోవాలని విపల యత్నం

వచ్చే ఏడాది మేలో జరిగే పార్లమెంటు ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సమాయతం అవుతున్నారు. ఈసారి సిట్టింగ్ అభ్యర్థులకు టికెట్టు ఇస్తారో లేదో తెలియడం లేదు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు పార్లమెంట్లో సైతం అటువంటి ఫలితాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గతంలో జరిగిన ఎన్నికలలో సిట్టింగ్ అభ్యర్థులను మారిస్తే ఫలితాలు ఇంత ఘోరంగా ఉండేవి కావు. పార్లమెంటు ఎన్నికలలో గతం పునరావృతం కాకుండా టిఆర్ఎస్ తన మార్పును ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తుంది.



నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు పార్లమెంటు నియోజకవర్గం గారు ఉన్నాయి. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీలకు కేటాయించగా మహబూబ్నగర్ స్థానాన్ని జనరల్ కు అవకాశం ఇచ్చారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పై పట్టు సాధించాలని బీజేపీ, టీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీలు వ్యూహరచన చేస్తున్నాయి. జనరల్ స్థానమైన మహబూబ్నగర్ నుండి ఉద్దండులు పోటీపడేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యంగా బిఆర్ఎస్ నుండి 2019 లో జరిగిన ఎన్నికల్లో మన్నె శ్రీనివాసరెడ్డి గెలుపొందారు. తన సమీప అభ్యర్థి బిజెపి నుండి పోటీ చేసిన డీకే అరుణ పై విజయం సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మూడవ స్థానానికి పరిమితమయ్యారు. ఈసారి ఎలాగైనా పట్టు సాధించాలన్న లక్ష్యంతో నాయకులు పావులు కదుపుతున్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో 2009 జనాభా లెక్కల ప్రకారం 1368863 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 606253 మంది మహిళా ఓటర్లు 672615 మంది పురుష ఓటర్లు ఉన్నారు. 2014లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన ఏపీ జితేందర్ రెడ్డి సీనియర్ పార్లమెంటేరియన్ ఎస్ జైపాల్ రెడ్డి పై విజయం సాధించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్నగర్ నుండి పోటీ చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు విఠల్ రావు పై విజయం సాధించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎల్కోటి ఎల్లారెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి విఠల్ రావు గెలిచారు. 1999లో జరిగిన ఎన్నికల్లో బిజెపి నుండి పోటీ చేసిన జితేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మల్లికార్జున్ పై గెలిచారు. 1998లో జనతదల్ నుంచి పోటీ చేసిన ఎస్ జైపాల్ రెడ్డి మల్లికార్జున్ పై విజయం సాధించారు. 1996లో డీకే అరుణ పై మల్లికార్జున్ గెలుపు పొందారు. 1991 లో జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గోపాల్ రెడ్డి పై మల్లికార్జున్ మరోసారి విజయం సాధించారు. 1989లో జైపాల్ రెడ్డి పై మల్లికార్జున్ గెలుపొందారు. 1984లో జనతా పార్టీ నుండి పోటీ చేసిన జైపాల్ రెడ్డి మల్లికార్జును ఓడించారు. 1980లో రామేశ్వరరావును మల్లికార్జున్ ఓడించారు. 1977లో డీకే సత్యారెడ్డిని రామేశ్వర రావు ఓడించారు. 1971లో 1967లో వరసగా రామేశ్వరరావు విజయం సాధించారు. 1962లో కె.ఆర్ వీరస్వామిని జేబి ముత్యాల రెడ్డి ఓడించారు. 1957లో రామేశ్వరరావు వెంకటేశమును ఓడించారు. 1957లో శంకర్ రెడ్డిని పులి రామస్వామి ఓడించారు.మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు మరో మూడు నెలల్లో జరగనున్నాయి. ఎన్నికల కోసం కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి లు సమాయతం అవుతున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ నుండి మాజీ ఎమ్మెల్యే చెల్లా వంశీచంద్ రెడ్డి బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతను గతంలో కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచారు 2018 లో జరిగిన మహ బూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో నిలిచారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయకుండా కసిరెడ్డి నారాయణరెడ్డి కి అవకాశం కల్పించారు. ప్రస్తుతం పార్లమెంటు బరిలో ఉండడానికి ఆయన ఆసక్తి చూపుతున్నారు.టిఆర్ఎస్ నుండి 2019 లో జరిగిన ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డి విజయం సాధించారు. మహ బూబ్నగర్లో ఎమ్మెల్యేలంతా కాంగ్రెస్ వారే గెలుపొందడంతో బి ఆర్ ఎస్ విజయంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. మన్నె శ్రీనివాస్ రెడ్డికి అవకాశం ఇస్తే ప్రజలు ఆదరిస్తారో లేదో అనే మీమాంసతో అధిష్టానం ఉంది. బి ఆర్ ఎస్ నుండి మహబూబ్‌నగర్ ఎంపీగా ఎవరిని బరిలో దించుతారో చూడాలి.ఇక బిజెపి నుండి పలువురు పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. ముఖ్యంగా రెండుసార్లు ఎంపీగా గెలిచిన ఏపీ జితేందర్ రెడ్డి బరిలో ఉండాలని చూస్తున్నారు. డీకే అరుణ శాంతి కుమార్ సైతం పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. మహబూబ్నగర్ పార్లమెంటు ఎన్నికల్లో ఈసారి త్రిముఖ పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి.

వక్ఫ్ఆస్తుల చట్టాన్ని రద్దు చేస్తే సహించేది లేదు

- వక్ఫ్ ఆస్తులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలి
- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కమిషనరేట్ ఏర్పాటు చేయాలి
- తెలంగాణ ఉద్యమ నేత, సామాజిక వేత్త హనీఫ్ అహ్మద్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

1995 వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తే సహించేది లేదని, రాజ్యసభలో బీజేపీ ఎంపీ హర్నాథ్ యాదవ్ వక్ఫ్ చట్టం రద్దు కోరుతూ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టడం శోచనీయమని తెలంగాణ ఉద్యమ నేత, సామాజిక వేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హనీఫ్ అహ్మద్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన మహబూబ్ నగర్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విభజించి పాలించు కుట్రలో భాగంగా, ముస్లిం మైనారిటీల ఆర్థిక స్థైర్యాన్ని దెబ్బతీయాలనే వ్యూహంలో భాగంగా ఈ చట్టం రద్దు చేయడానికి పావులు కదుపుతోందని ఆరోపించారు. కొందరు దురాశపరులు ముతవల్లీలతో కుమ్మక్కై, సగానికి పైగా వక్ఫ్ ఆస్తులు కబ్జా చేశారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోనూ ఇదే జరిగిందని తెలిపారు. ముస్లిం మైనారిటీల పట్ల కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. వక్ఫ్ ఆస్తుల చట్టం రద్దు ప్రతిపాదన చేస్తూ బీజేపీ రాజ్యసభ సభ్యుడు హర్నాథ్ యాదవ్ ప్రవేశ పెట్టిన ప్రైవేటు మెంబర్ బిల్లును పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. భూస్వాములు, కొంతమంది ధనవంతులు నిరుపేద ముస్లింల కోసం, అనాథల కోసం, నిరాశ్రయుల సంక్షేమం కోసం , వారి జీవన స్థితిగతులు మెరుగుపరిచేందుకు లక్షలాది భూములు, ఆస్తులు సదుద్దేశంతో ఇచ్చినట్లు తెలిపారు. దాతలు యిచ్చిన ఈ భూముల్ని అమ్మే అధికారం వక్ఫ్ బోర్డుకు సైతం లేదన్నారు. కానీ కొందరు ముతవల్లీలు సైతం వక్ఫ్ ఆస్తుల అక్రమ వ్యాపారానికి, కబ్జాలకు సహకరిస్తున్నారని తెలిపారు. కోట్లాది రూపాయల వక్ఫ్ బోర్డు భూములు కబ్జాదారుల చేతుల్లో అన్యాక్రాంత మవుతున్నాయని, సంస్థ ఆస్తులకు కాపలాగా ఉండాల్సిన కొందరు మసీదుల అధ్యక్షులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరి కొంత మంది అధికారులు కలిసి ఈ దందాను కొనసాగిస్తూ అక్రమార్కు లను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈద్గా ఈనాం భూములను ఆక్రమించి పాస్ పుస్తకాలు కూడా పొందుతున్నారని, ఈ అక్రమాలను అరికట్టి , వక్ఫ్ ఆస్తులను సద్వినియోగపరిచేందుకు దేవాదాయశాఖలో మాదిరిగా వక్ఫ్ కమీషనరేట్ ఏర్పాటు చేయాలని హనీఫ్ అహ్మద్ డిమాండ్ చేశారు

గ్రామాలను కమ్మేస్తున్న మంచు



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండలంలో పలు ప్రాంతాలలో సోమ, మంగళవారాలలో ఉదయం మంచు కప్పేయడంతో జాతీయ రహదారిపై పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 8:30 గంటల వరకు భూమిని కప్పేస్తున్న మంచుతో జాతీయ రహదారిపై వాహనాలు ఆలస్యంగా నడిచాయి .వాహనదారులు తడిసి ముద్దవుతున్నారు. చూసి ఇదే మంచని ఆందోళన చెందుతున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ఉదయం 8 గంటల వరకు పూర్తిగా నేలపై ఆకాశం భూమి ఒక్కటే లాగా మంచు కప్పేస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

రాముకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన నక్కల రాము అనే యువకుడి అవయవాలు దానం చేసిన వ్యక్తి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈనెల 15న ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో నక్కల రాము మూడు రోజులుగా చికిత్స పొందుతున్నారు. తలకు బలమైన గాయం అవడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లు డాక్టర్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. అక్కడి డాక్టర్ల సూచన మేరకు నక్కల రాము అవయవాలను దానం చేసి పదిమందికి ప్రాణదాతలు కావాలని కుటుంబ సభ్యులకు సూచించారు. దీంతో తమ కుమారుడు మృతి చెందిన... తన అవయవాల ద్వారా పదిమందికి ప్రాణాలు నిలబడతాయని ఉద్దేశంతో జీవన్ అమర్ ట్రస్ట్ నిర్వాహకులకు అవయవాలను దానం ఇచ్చేందుకు అంగీకరించి తమ పెద్ద మనసును చాటుకున్నారు. నక్కల రాము అవయవాలను దానం చేయడం ద్వారా తమ గ్రామమైన కానాయపల్లికి గుర్తింపు వచ్చిందని తెలియడంతో మంగళవారం మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి తన స్వగ్రామమైన కానాయపల్లి కి వచ్చి నక్కల రాము కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల ఆర్థిక సహాయం చేశారు. అవయవాలు దానం చేసిన నక్కల రాము జ్ఞాపకార్థం పదిమందికి ఉపయోగపడే ఆదర్శవంతమైన కార్యక్రమాన్ని చేపట్టాలని రావుల చంద్రశేఖర్ రెడ్డి గ్రామస్తులకు తెలిపారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, రావుల రఘువర్ధన్ రెడ్డి. టిఆర్ఎస్ నాయకులు నక్కల శాంతన్న, గ్రామ టిఆర్ఎస్ ప్రెసిడెంట్ హోటల్ రాజు, పి.వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్ దారముని నాగరాజు, జే.పెద్ద కురుమయ్య శాస్త్రి పాస్టరు, కొండి గారి రాజు, నక్కల పెద్దగిరి రాముడు, చిన్నాన్న తదితరులు ఉన్నారు.

పెరుగుతున్న 'చలి'







- పట్టణాలు గ్రామాలను కమ్మేస్తున్న మంచు....
- శీతాకాలం మొదలైందో లేదో స్వెటర్లు రగ్గులు స్టాల్స్ వెలిశాయి..
- వస్తువులకు పెరుగుతున్న గిరాకీ...
- వృద్ధులు చిన్న పిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ అవసరం : వైద్య నిపుణులు

నవ తెలంగాణ- కందనూలు

ప్రస్తుతం వాతావరణంలో ఏర్పడిన మార్పుల వల్ల జిల్లాలో చలి తీవ్రత అధికమైంది ఎక్కడ చూసినా ఉదయం పదిగంటలైన పలు ప్రాంతాల్లో మంచు ఆవరించి ఉంది వివిధ ప్రాంతాలకు రాకపోకల సాగించే వాహనాదారులు కమ్మేసిన మంచు రహదారితో వెళ్లేందుకు చంపుతున్నారు ఎదురుగా వచ్చే వాహనాదారులు కనిపించని పరిస్థితి నెలకొంది ఈ క్రమంలో చలి నుంచి వెచ్చదనం కోసం ఉన్ని దుస్తులను ఆశ్రయిస్తున్నారు దీంతో ఉన్ని వస్తువులకు గిరాకీ పెరిగింది నాగర్ కర్నూలు జిల్లాలో వాతావరణ పరిస్థితులు దిగజారాయి చలి తీవ్రత మరింత అధికమై పట్టణ ప్రాంతాలు మొదలుకొని పల్లెల్లో కూడా ఉదయం మంచుతో కమ్మేసిన దృశ్యాలు దర్శనమిస్తున్నాయి ఏజెన్సీ ప్రాంతాల్లో పాటు కృష్ణా నది తీర ప్రాంతంలో చలి తీవ్రత మరింత అధికమైంది వీటి నుంచి ఉపశమనం వెచ్చదనం కోసం ప్రజలు ఉన్ని దుస్తులను కొనుగోలు చేస్తున్నారు దీంతో అన్ని వ్యాపారులకు గిరాకీ పెరిగింది ప్రత్యేకించి చిన్న పిల్లలకు వృద్ధులకు రక్షణ కోసం ఈ దుస్తులు వాడుతున్నారు అలాగే పల్లెల్లో చలి నుంచి వెచ్చదానం కోసం చలిమంటలు వేసుకుంటున్నారు ఇలాంటి వాతావరణ పరిస్థితిలో చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు..

ఆస్తమా రోగులు జాగ్రత్తగా ఉండాలి...



శీతా కాలంలో ఆస్తమారావులు చాలా జాగ్రత్తగా ఉండాలని చలి తీవ్రతకు శ్వాసనాళాలు ముడుచుకుపోయి శ్వాస తీసుకోవడం ఇబ్బంది కరంగా మారే అవకాశం ఉంది బయటకి వెళ్లాల్సి వస్తే స్వెటర్లు కాళ్లకు సాక్సులు ముఖానికి మాస్కులు వేసుకోవాలి. చలిలో జ్వరము జలుబు సైనసైటిస్ ఇలాంటి వ్యాధులతో పాటు చర్మ సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తాయని వైద్య నిపుణులు చెప్తున్నారు.

దాక్టర్ చక్రధర్ వైద్య నపుణులు..

పట్టణాల నుండి పల్లెలకు ఉన్ని దుస్తుల వ్యాపారం..

పట్టణాల నుండి పల్లెలకు ఆటో ద్వారా ఉండి వస్తువులను రోజువారీగా గ్రామాలు తిరుగుతూ చిరు వ్యాపారాన్ని సాగిస్తున్నాము గ్రామాల్లో మధ్యతరగతి వారు మా వ్యాపారాన్ని బాగా ఆస్వాదిస్తారు తక్కువ ధరలో ఇంటి వద్దకే వచ్చి ఉన్ని దుస్తులు రగ్గులు అమ్ముతుంటాం

సత్యనారాయణ చిరు వ్యాపారి..

ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతున్నాయి..

వారం రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా తగ్గడంతో చలి తీవ్రత ఎక్కువగా మారడంతో చలికి వనికే పరిస్థితి వస్తుంది అందుకే స్వెటర్లు కొనడానికి ఎక్కువ మగ్గు చూపుతున్నాము ఉండి వస్తువులు ధరించి మా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నామని అన్నారు..

భాస్కర్.. కొనుగోలు దారుడు..

హోల్సేల్ ధరకే రిటైల్ అమ్మకం..

మా వద్ద ప్రతి ఏడాది రెగ్యులర్ కస్టమర్లు వస్తున్నడంతో వారికి నాణ్యత కూడిన రగ్గులు అందిస్తాము ఢిల్లీ హర్యానా ప్రాంతాలకు వెళ్లి హోల్సేల్గా తీసుకువస్తాం ప్రతి సంవత్సరము కూడా వారు కొనుగోలు చేస్తారు వారికి బయట షాపింగ్ మాల్స్ ధరల కంటే తక్కువ ధరలకే తాము ఉన్ని దుస్తులను అందిస్తున్నాము తమ దగ్గర అన్ని రకాల రగ్గులు బెడ్ షీట్లు స్వెటర్లు 39 రకాల అందుబాటులో ఉన్నాయని పెద్ద దుకాణాల్లో 400 లభించే చిన్నారుల స్వెటర్లు తాము 2వందలకే విక్రయిస్తున్నామని అన్నారు..

సాజిద్ ఉన్ని దుస్తుల వ్యాపారి..

అభివృద్ధి పనులతోనే సమాధానం : ఎమ్మెల్యే



నవతెలంగాణ -పెద్దమందడి.

మనం చేసే అభివృద్ధి పనులే ఇతరులు మాట్లాడే మాటలకు సమాధానం కావాలని ప్రతి ఒక్కరు సమ్యమానం పాటించి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి, బలిజపల్లి గ్రామాలలో నిర్వహించిన కృతజ్ఞత సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటిసారి జంగమయ్యపల్లి బలిజపల్లి జంట గ్రామాలకు వెళ్లిన ఆయనకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన నృత్యాలు చేస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి నిర్లక్ష్యంగా మాట్లాడిన వారికి గ్రామాల్లో మనం చేపట్టే అభివృద్ధి పనులే సమాధానమవ్వాలని అయన అన్నారు. బలిజపల్లి, జంగమయ్యపల్లి గ్రామాలను తన దృష్టిలో ఉంచుకొని మొదటి ప్రాధాన్యతగా గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ప్రత్యేక స్థలాన్ని గుర్తించి ఇండ్లు లేని నిరుపేద గ్రామస్తులందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపడతామని అయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజి వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గిరిజ సురేందర్ గౌడ్, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -పెద్దమందడి.

పెద్దమందడి మండలం జంగమయ్య పల్లి గ్రామ శివారులో గల కొమ్మల గట్టుపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి,సాయిబాబా ఆలయాలలో మంగళవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు మల్లేష్ మొక్కులో భాగంగా 1016 కొబ్బరికాయలు కొట్టే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ సుభాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గిరిజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పాలన పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

ప్రజా పాలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వనపర్తి ఐ డి ఓ సి కార్యాలయంలోని ప్రజావాణి మందిరంలో ప్రజాపాలన కార్యక్రమం పై జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దారులు, ఎంపీడీఓలతో సమావేశమై అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాన్ని ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ 2024 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని గ్రామస్థాయి, మండల స్థాయి, పట్టణ స్థాయిలలో అవసరమైన అధికార బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. నియోజక వర్గానికి ఒక ప్రత్యేక అధికారిని, అలాగే మండలానికి ప్రత్యేక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు ఒక గ్రామ పంచాయతీలో, మధ్యాహ్నం 2 నుండి 6 గంటల వరకు మరో గ్రామ పంచాయతీలో, అలాగే మున్సిపల్ వార్డులలో సైతం కార్యక్రమాన్ని నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో ముందుగానే ప్రజలకు అవగాహన కల్పించేందుకు టాం.. టాం.. వేయించాలన్నారు. గ్రామసభ కోసం సిబ్బందిని నియమించాలని, దరఖాస్తుల స్వీకరణ కోసం కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాలలోని ఆయా వార్డులలో సైతం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అన్నారు. మేజర్ గ్రామాల్లో ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించాలన్నారు. గ్రామసభ నిర్వహణ సందర్భంగా లబ్ధిదారులకు తాగునీరు, దరఖాస్తుల స్వీకరణలకు కౌంటర్లు, షామియానాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి ఒక్క అధికారి పై ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ప్రత్యేక అధికారులు , ఎంపీఓలు, పాల్గొన్నారు.

అంగరంగవైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



నవతెలంగాణ- వనపర్తి

ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి మహా మండల పడిపూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము ఆలయ ప్రధాన అర్చకులు రమేష్ శర్మ సిద్ధాంతి, ముత్తు గురుస్వామి, నరేందర్ గురుస్వామి, గట్టు, వెంకన్న గురుస్వామి, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగేష్ గారి ఆధ్వర్యములో వైభవంగా చేపట్టారు. ఉదయం సుప్రభాత సేవ, గోపూజ, అష్ట అభిషేకాలు, చక్రస్నానం, పల్లకి సేవ, భిక్షా కార్యక్రమం చేపట్టారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీసులు తీసుకొని గురుస్వాములను, నారికేళ గురుస్వామి బీచుపల్లిని సన్మానిచారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ ఆలయ కమిటీ పూజా కార్యక్రమాన్ని ఇంత వైభవంగా తన చేతుల మీదుగా నిర్వహించడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ పూజ నిర్వహించడం ద్వారా ఆత్మసంతృప్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. దేవుడు శక్తి ఇచ్చేవరకు పూజా కార్యక్రమము నిర్వహిస్తానని అన్నారు. అదేవిధంగా అయ్యప్పలు సురక్షితంగా తమ యాత్ర చేయాలని కాంక్షించారు. అయ్యప్పస్వాములతో కలసి నిరంజన్ రెడ్డి, రావుల భిక్ష స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, లక్ష్మినారాయణ, రగుమా రెడ్డి, ప్రకాష్, నందిమల్ల అశోక్, అనిల్, పుట్టపాకల మహేష్, నందిమల్ల శ్యామ్, నాయకులు పి.రమేష్ గౌడ్, తిరుమల్, ఆవుల రమేష్, జోగు షాంతన్న, రాజశేఖర్, గౌస్, రమేష్, జేమేల్, నిరంజన్ పాల్గొన్నారు.

28న మండల సర్వసభ్య సమావేశం

నవ తెలంగాణ - పెద్దకొత్తపల్లి



ఈనెల 28వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆవేశం ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ హాలులో 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మండలం లోని సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిడిలో అధ్యక్షులు మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు సమాచారంతో సమావేశానికి హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా బాక్సింగ్ డే సంబరాలు..

నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎం బి చర్చ్ ఆవరణలో మంగళవారం క్రైస్తవులు బాక్సింగ్ డేను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా యువకులు క్రికెట్ పోటీలు, చిన్నారులకు, మహిళలకు ఆటపాటల పోటీలు నిర్వహించుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా నుండి వచ్చిన సనీత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన క్రైస్తవులందరికీ బాక్సింగ్ డే సందర్భంగా ప్రేమ విందును ఏర్పాటు చేశారు. సాయంకాలము ఆట పాటల పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం బి ఫీల్డ్ చైర్మన్ డాక్టర్ రెవరెండ్ చర్చ్ చైర్మన్ జోసఫ్, వైస్ చైర్మన్ సంపత్ కుమార్, సెక్రటరీ. సంపత్ కుమార్,బీఎస్ ఏలియా, బెంజమిన్ ,దయానంద్,. విజయ్ కుమార్, భాస్కర్, హనీ, శ్రీకర్ బాబు,ప్రదీప్ కరుణాకర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా బాడ్మింటన్ టోర్నమెంట్లో విజేత పెద్దకొత్తపల్లి జట్టు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

కల్వకుర్తి పట్టణంలో వందేమాతరం ఫౌండేషన్ మరియు అక్షరవనం సౌజన్యంతో అక్షరవనం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి బాడ్మింటన్ టోర్నమెంట్లో పెద్దకొత్తపల్లి జట్టు మొదటి బహుమతి సాధించింది. ఉమ్మడిజిల్లాల నుంచి 70 జట్లు పాల్గొనగా అందులో మొదటి బహుమతిని పెద్దకొత్తపల్లి జట్టు కైవసం చేసుకుంది . బహుమతుల ప్రధానోత్సవానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకి షీల్డులు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియం లేకపోయినప్పటికి పెద్దకొత్తపల్లి క్రీడాకారులు గొప్పగా ఆడారని ఆయన కొనియాడారు. పెద్దకొత్తపల్లి నుంచి 3 జట్లు పాల్గొంటే అందులో రెండు జట్లు ప్రీ క్వార్టర్స్ కు ఒక జట్టు ఫైనల్ కి చేరి కప్పు సాధించడం గొప్ప విషయం అని క్రీడాకారులను ఆయన అభినందించారు. వారికి ఇండోర్ స్టేడియం అందుబాటులో ఉన్నట్లైతే మరింతగా రాణించి భవిష్యత్ తరాలకి ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. మొదటి స్థానం గెలుపొందినందుకు గ్రామ సర్పంచ్, మరియు గ్రామస్తులు బ్యాడ్మిట్ క్రీడాకారులను అభినందించారు.



ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు ,అమరచింత మండల కేంద్రాలలో మరియు గ్రామాలలో మంగళవారం సిపిఐ(భారత కమ్యూనిస్టు పార్టీ)ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా , ఆత్మకూరు పట్టణంలో సిపిఐ సీనియర్ పార్టీ నాయకులు నరసింహ శెట్టి, పార్టీ పతాకావిష్కరణ ఈ సందర్భంగా మండల నాయకులు రాబర్ట్ మాట్లాడుతూ.. భారత దేశంలో 98 సంవత్సరాల క్రితం ఎర్రజెండా పేదల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐగా పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి కె మోషా ,లక్ష్మీనరసింహ శెట్టి, మండల నాయకులు భీమన్న, చెన్నప్ప, మాసన్న, లింగన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అమరచింతలో. అమరచింత పట్టణంలో సీనియర్ నాయకులు శ్యాంసుందర్ పార్టీ పథకావిష్కరణ చేశారు .ఈ సందర్భంగా మండల నాయకులు అబ్రహం మాట్లాడుతూ.. ప్రజల హక్కుల కోసం 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. నేటి వర్తమాన రాజకీయ పరిస్థితులు అరాచక శక్తులు చట్టసభల్లో అడుగుపెట్టిన కార్పొరేట్ వ్యక్తులని కొమ్ముకోస్తున్న పేదలను మరింత పేదలుగా, ధనవంతులు మరింత ధనవంతులుగా తయారు చేస్తున్న ప్రభుత్వాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భాస్కర్, రవీందర్, మసప్ప, రఘు, లక్ష్మీనారాయణ, నిసార్ ,సౌలు,పెంటన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఉమ్మడి మండల గోపాలపేట స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గోపాల్పేట్ మండల కేంద్రంలో ఈదుగా క్రికెట్ గ్రౌండ్లో మంగళవారం వనపర్తి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను గోపాల్పేట మండల ఇన్చార్జి సత్యశీలా రెడ్డి ప్రారంభించారు. నేటి నుంచి డిసెంబర్ 31 వరకు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ దాత అర్ స్పాన్సర్ నరెదల యుగేందర్ రెడ్డి (ఎదుట్ల స్వగ్రామం) ఆధ్వర్యంలో జరుగుతున్న మొదటి బహుమతి30016/-మరియు సీల్డ్ రెండో బహుమతి20016/- మరియు సీల్డ్ వనపర్తి ఎమ్మెల్యేతూడి మెగారెడ్డి చేతుల మీదుగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటివరకు 20 టీములు క్రికెట్ టోర్నమెంట్ ఆడుతున్నాయని తెలిపారు. మండల ఇన్చార్జ్ సత్యశిల మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ద్వారా క్రికెట్ టోర్నమెంటు మొదటి బహుమతి, రెండో బహుమతి సీల్డ్ కవర్లు అందజేస్తారని తెలిపారు. యువకులు క్రీడల్లో రాణించడం ద్వారా మనో వికాసం మనోధైర్యంతో ఆత్మస్థైర్యం తోచదువులో ఉత్సాహంగా రాణిస్తారని క్రీడలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని గోపాల్పేట ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య షీలా రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రదాత అర్ స్పాన్సర్ నరెదల యుగేందర్ రెడ్డీ, వనపర్తి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కోంకి వెంకటేష్, టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీర్, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపి చంద్రశేఖర్, కో ఆప్షన్ ఎండి మతిన్, గోపాల్పేట మండలం ఎస్పై వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాడు నెంబర్ వెంకటయ్య, సుధాకర్ రావు , ఏదుట్ల మెడికల్ రాజు, సుధాకర్ రెడ్డి,కె కృష్ణయ్య, ఉప్పరి యాదగిరి, మెకానిక్ శంకర్, మేస్త్రి శివ,డోజర్ లక్ష్మణ్ రమేష్ వివిధ మండలాల క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ జిల్లా సంఘం అధ్యక్షుడి ఎన్నిక



నవతెలంగాణ కందనూలు

నాగర్‌కర్నూల్ నాయి బ్రాహ్మణ జిల్లా సంఘం ఎన్నికలు మంగళవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అచ్చంపేట పట్టణానికి చెందిన కానుగుల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొల్లాపూర్ పట్టణానికి చెందిన టి. సురేష్ ఎన్నుకోబడ్డారు. క్యాషియర్ గా కల్వకుర్తికి చెందిన కె. శ్యామ్, గౌరవాధ్యక్షురాలుగా వనపట్ల సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా నాలుగు తాలూకాలకు చెందిన సభ్యులు ఎన్నికయ్యారు. వీరిలో నాగర్కర్నూల్ పట్టణానికి చెందిన ఎస్. తిరుపతయ్య, కొల్లాపూర్ పట్టణానికి చెందిన ఎం. సత్యం కల్వకుర్తి పట్టణానికి చెందిన కే. జంగయ్య ఎన్నిక పడ్డారు. కార్యదర్శులుగా కే. వెంకట రాములు, ఉపాధ్యక్షులుగా కోడేరు గ్రామానికి చెందిన జె. మహేష్, ఉపాధ్యక్షుడిగా పెంట్ల వల్లి గ్రామానికి చెందిన వల్లూరి మహేష్, ఎన్నుకోబడ్డారు. 2017లో మొదటి సారిగా జిల్లా జనరల్ బాడీని నాయి బ్రాహ్మణ సభ్యులు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడిగా వనపట్ల గ్రామానికి చెందిన వనపట్ల సుబ్బయ్య ఐదేళ్ల కాలం పాటు తన బాధ్యతలను నిర్వహించారు. అనంతరం నూతనంగా కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణ సభ్యులు దాదాపుగా 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. బాలస్వామి, ఎస్. నరసింహ, ఎస్. పురుషోత్తం, ఏం. శివుడు, ఎస్. బాలస్వామి, జే, మహేష్, శేఖర్, వై. మల్లేష్, పి సత్య నారాయణ, సి బాలరాజ్, టి. వెంకటస్వామి ఇతరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంట్రాక్టర్ ఏఎన్ఎంలు



నవ తెలంగాణ- కంద నూలు

నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ మరియు ఈసీ ఏఎన్ఎంలు మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గౌరవప్రదంగా ఎమ్మెల్యే ని కలిసి బొకే ఇచ్చి అభినందనలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారి యొక్క సమస్యలు ఎమ్మెల్యే కి తెలియజేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 16 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న సెకండ్ ఈసీ అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎమ్స్ వారి యొక్క సమస్యలపై ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మమ్ములను గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ కాంట్రాక్టు ఏఎన్ఎంలు జ్యోతి కృష్ణవేణి హైమావతి కళావతి అరుణ పద్మ రమా సునీత సుజాత తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలింగ్ పోలీసులు ఆటోను స్వాధీనం

నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా రవి థియేటర్ సమీపంలో అనుమానాస్పదంగా ఆగి ఉన్న ఆటోలో కాపర్ వైర్లు తో కూడిన ఆటో ను గమనించిన పెట్రోలింగ్ పోలీసుల ను గమనించిన దుండగులు ఆటోను వదిలేసి పరారయ్యారు ఆటోలో విలువైన కేబుల్ బండల్ ఉండడంతో ఆటోను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.

అంబేద్కర్ స్ఫూర్తితోనే డిసెంబర్ 26 న అసమానత వ్యతిరేక దినం

- జై భారత్ జైహిూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

అంబేద్కర్ స్ఫూర్తితో జై భారత్ ఆధ్వర్యంలో మంగళవారం అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద అసమానత వ్యతిరేక దినం నిర్వహించినట్లు జై భారత్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జైహిూ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మేశ్వర్‌దున్న హాజరు అయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు అంబేద్కర్ కుల వివక్షతల మీద అలుపెరగని పోరాటం చేసి అందులో భాగంగా మనుస్మృతి దహనం చేశారని, ఆయన స్ఫూర్తితోనే నేడు అన్ని మతల లోని వివక్షతలను దహనం చెయ్యాలని, రూపు మాపాలి అని జై భారత్ ఆధ్వర్యంలో అచ్చంపేట అమరవీరుల స్తూపం వద్ద అన్ని మత గ్రంథాలలోని వివక్షతలు గల గ్రంథన్ని దహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ గారు ఇంకా కొంత కాలం మనతో పాటు ఉంటే అయిన కూడా అన్ని మతల వివక్షతపై తన గళాన్ని వినిపించే వారు అన్నారు ఆయన వారసులుగా ఆ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బుక్కపురం మహేష్, జై భారత్ ఎస్సీ పోరాట వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి బాలరాజు, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు కొండలు, మహేష్, ప్రవీణ్, శంకర్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మూ కాశ్మీర్ ను తలపించేలా..

నవతెలంగాణ - తిమ్మాజీపేట



తిమ్మాజీపేట మండలం జమ్మూ కాశ్మీర్ ను తలపించేలా పొగ మంచు10 గంటల వరకు ఉండడంతో ప్రజలు వింతగా ఆకాశాన్ని చూస్తూ ఉండి పోయారు. తిమ్మాజీపేట మండలంలో మరి ఎక్కువగా ప్రజలు ఉదయం 9 గంటల వరకు చీకటిగా పొగ మంచు చల్లని వాతావరణం ఉండటం ఆశ్చర్యానికి గురయ్యారు ప్రధాన రహదారి పై ఉదయం 9 గంటల వరకు వాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించారు. కొన్ని గ్రామాల్లో చలి ఎక్కువగా ఉండటంతో మంటల నుండి చలిని కాపాడుకుంటూ కూర్చున్నారు. మంచు కురుస్తుండడంతో చిన్నారులు సంతోషంగా కేరింతలు కొడుతూ ఆస్వాదించారు. ఒకరోజు ఇంత ఉష్ణోగ్రత పడిపోయి మంచు ప్రదేశంలో మారిపోయిన తిమ్మాజీపేట మండల ప్రజలు జమ్ము కాశ్మీర్ లో ప్రతిరోజు సంవత్సరం పొడవునా...ఇలాగే ఉండొచ్చునని ప్రజలు అనుకుంటున్నారు.

నేటితో ముగియన్న మద్దిమడుగు ఉత్సవాలు

నవతెలంగాణ పదర



అచ్చంపేట ఎమ్మెల్యే దంపతులు గౌరవ ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సతీమణి. అనురాధ అమ్రాబాద్ జడ్పిటిసి, ట్రస్ట్ చైర్ పర్సన్ గారి చేతుల మీదుగా జరిగిన పూజలు..సోమవారం అనగా నిన్నా రాత్రి శ్రీ సీతా సామెత శ్రీ రామ చెంద్ర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం. శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారి మహా పడి పూజ కార్యక్రమం.ఈ రోజు ఉదయం 108 కలశాలు మద్దిమడుగు గ్రామ శ్రీ రామాలయం ఆలయం నుంచి తెచ్చి శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి వారి కి భక్తి శ్రద్ధలతో అభిషేకం జరిపారు అనంతరం..రంగ రంగ వైభవంగా శ్రీ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం.వేలాదిగా తరలివచ్చిన ఆంజనేయ స్వామి మాలాధారణ భక్తులు.భక్తుల కు అన్ని సౌకర్యాలను కల్పించిన దేవాల అధికారులు. కార్యక్రమం అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

గ్యాస్ ఈ కేవైసీకి తప్పని తిప్పలు

నవతెలంగాణ - ఉప్పునుంతల



ఉప్పునుంతల మండలం పరిధిలో తాడూరు గ్రామానికి చెందిన మహిళలు గుండమోని నారమ్మ, బాత్కుల బాలమ్మ మంగళ వారం ఉప్పునుంతల మండలా కేంద్రానికి బస్సు సౌకర్యం లేక ఇండియన్ గ్యాస్ కనెక్షన్ ఆఫీసు ఉప్పునుంతల ఉన్నందున కాలినడకన ఆరు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ ఈ కేవైసీ చేయచుకోవడానికి వెళ్తున్న వృద్ధుల మహిళలను విచారించగా గ్రామాలలో అందరూ అంటున్నారు గ్యాస్ ఆఫీసుకు వెళ్లి వేలు పెడితేనే కానీ గ్యాస్ తక్కువ రేటుకు రాదంట అని వాళ్ళు తెలిపారు. పౌర సరఫరల సంబంధిత శాఖ అధికారులు ప్రతి గ్రామాలలో ఆందోళన చెందుతున్న మహిళలకు అర్థమయ్యే రీతిగా దండోరా వేయించి గ్యాస్ వినియోగదారులకు పలు సూచనలు తెలపాలని కోరుతున్నారు.

మాజీ మంత్రిని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి..



నవ తెలంగాణ వెల్దండ

మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగవారం హైదరాబాద్ లో కలిశారు. ఆయన తో పాటు నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుభాష్, సతీష్, శివ తదితరులు ఉన్నారు.

విజయవంతంగా ప్రాణ ప్రతిష్ట అక్షింతల వితరణ

నవతెలంగాణ-తెలకపల్లి



మండల కేంద్రంలో మంగళవారం అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్ అయోధ్య వారి ఆధ్వర్యంలో పంపించిన శ్రీ రాముల వారి అక్షింతల వితరణ కార్యక్రమం విజయవంతమైనట్లు జిల్లా అధ్యక్షులు శివయ్య గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ అభయఆంనేయ స్వామీ దేవాలయ ప్రాంగణంలో మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివయ్య గౌడ్ తోపాటు గ్రామ అధ్యక్షులు ప్యారసాని రామకృష్ణ ప్రఖండ సభ్యులు శివకృష్ణ పూరి రాజేష్ శివ కేశవులు పోతుల మల్లేష్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

క్రిస్మస్ వేడుకల్లో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మర్రికల్ గ్రామం లో క్రిస్మస్ వేడుకలలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని క్రిస్మస్ పండుగ వేడుక సందర్భంగా కేక్ కట్ చేశారు, క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ను, సర్పంచులను క్రిస్టియన్ సోదరులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, సత్యం ,పగడాల చిన్నయ్య ,మాజీ ఎంపీటీసీ దండు నరసింహ ,మర్రికల్ ఉప సర్పంచ్ జగన్, గ్రామ, నాయకులు,యువకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు,క్రైస్తవ సోదరా, సోదరిమనులు,పాల్గొన్నారు.



ప్రజా పాలనలో అలసత్వం వహించవద్దు

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్
- అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించాలి
- ఒకరోజు ముందు గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించాలి
- రేషన్ కార్డు ప్రభుత్వ పథకాల వినియోగానికై అర్హుల నుంచి ఒకే దరఖాస్తు స్వీకరించాలి



నవతెలంగాణ కందనూలు

రాష్ట్ర నూతన ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని, జిల్లా వ్యాప్తంగా అధికారులు గ్రామ సభల నిర్వహణకు అన్నిఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా అధికారులు, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట రెవెన్యూ డివిజనల్ అధికారులు, డిఎల్పిఒలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, వ్యవసాయ, రెవిన్యూ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, 461 గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, 4 మున్సిపాలిటీల ఉద్యోగులతో ఆయన ప్రజా పాలన నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.... జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.నియోజకవర్గం, మండల, గ్రామస్థాయిలో ప్రత్యేకాధికారుల బృందాలు ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. పంచాయతీ స్థాయిలో ప్రత్యేకాధికారిని ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామసభలో ఏర్పాటు చేసిన ప్రతి కౌంటర్‌కు ప్రజాపాలన బోర్డు ఉండాలన్నారు. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సామాజిక భద్రత, సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీలు అందించడం కోసం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నూతన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామ సభలు సజావుగా జరగాలని, ఆయా అధికారులు, బృందాలు ఎలాంటి అలసత్వం వహించవద్దన్నారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా స్వీకరించాలన్నారు. సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని కోరారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని 461 గ్రామపంచాయతీలు, నాగర్ కర్నూల్ కల్వకుర్తి కొల్లాపూర్ అచ్చంపేట మున్సిపాలిటీలోని 86 వార్డుల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా తదితర పథకాలు (ఆరు గ్యారెంటీ)ల కోసం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6 వరకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. జిల్లాలో అర్హులైన దరఖాస్తుదారుల సౌకర్యార్థం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, వారికి కావాల్సిన కుర్చీలు, టెంట్లు, తాగునీరు, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ఒకరోజు ముందు గ్రామాలు, వార్డుల్లో దండోరా వేయించాలన్నారు. కార్యక్రమాలు నిర్వహించబోయే తేదీలు, సమయాలను ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో ఎలాంటి సమస్య లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డిఆర్డిఓ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు మండలాల ప్రత్యేక అధికారులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజల అండ ఎర్రజెండా :సీపీఐ



తెలకపల్లి : పేద ప్రజల సమస్యల పరిష్కారానికి అండ ఎర్రజెండా అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే కేశవులు గౌడ్ అన్నారు. మంగళవారం సిపిఐ 99వ వార్షికోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 99 సంవత్సరాలు కొనసాగుతున్న తరుణంలో పేద ప్రజల పక్షాన నిరంతర పోరాటాలు చేస్తున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని వారు అన్నారు. ఎన్నో ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చినప్పటికీ ప్రజా సమస్యల సాధనకై పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని భూమిపైమానవులు ఉన్నంతకాలం,ఈ భూమి ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని వారు అన్నారు. కార్మికులకు కర్షకుల తరపున ముందు నడిచేది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. యువకులు నిరుద్యోగులు ఆలోచించి కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకుపోయే విధంగా యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్, మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బాలమురళీకృష్ణ సిపిఐ గ్రామ కార్యదర్శులు బుగ్గ స్వామి, లాలు, నిరంజన్, నారాయణ, బాలకృష్ణ సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనందు జి సిపిఐ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత సిపిఐ నాగర్కర్నూల్ మండల కార్యదర్శి మర్యాద వెంకటయ్య. వహించారు.అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రత్యయము అని అన్నారు,రాజకీయంగా అనేక బుజ్జి పార్టీలు వచ్చి కనుమరుగైనాయని, కానీ పేద కోసం వారి సమస్యలపై పోరాడుతున్న కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల గొంతుకగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మారేడు శివ శంకర్, టౌన్ సిపిఐ కార్యదర్శి కపిలవాయి గోపి చారి, సహాయ కార్యదర్శులు కొత్త రామస్వామి కొట్ర శేఖర్, ఆంజనేయులు, సుధాకర్ వివిధ గ్రామాల శాఖ కార్యదర్శులు హుస్సేన్, ఎండి కాజా, దామోదర్, రాములు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధు గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎన్నపోతుల ప్రకాష్, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : దనార్జన కోసం బూర్జువా పార్టీలు పనిచేస్తాయని పేద ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీలు పోరాటం చేస్తాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విజయుడు, తన్నీరు నరసింహాలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సిపిఐ జెండాను సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మండల సమితి కార్యదర్శి బుల్లెద్దుల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ, విజయుడు ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి వివిధ గ్రామాల సిపిఐ కార్యదర్శులు కురుమయ్య లక్ష్మణస్వామి గడ్డి గోపుల రాములు మూలరాళ్ల రామకృష్ణ సిపిఐ మండల నాయకులు సాయిలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో సిపిఐ 99 వ ఆవిర్భావ దినోత్సవాన్ని సిపిఐ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కోళ్ల యేసయ్య, మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ గ్రామ సిపిఐ కార్యదర్శి కురుమయ్య, సామాయ్య, గ్రామ సహాయ కార్యదర్శి కృష్ణ, అధ్యక్షుడు అంజి, సి ఐ టి సి గ్రామ అధ్యక్షులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గెలుపు పట్ల మొక్కులు చెల్లించిన సర్పంచ్..



నవ తెలంగాణ వెల్దండ

కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి గెలుపు పట్ల వెల్దండ మండల పరిధిలోని కంటోన్ పల్లి గ్రామ సర్పంచ్ పెద్ది రామకృష్ణ మంగళవారం మైసిగండి మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లిచారు . ఎన్నికల సమయంలో కసి రెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే గా గెలిస్తే మొక్కు చెల్లిచుకుంటనని మొక్కులు మొక్కి ఎమ్మెల్యే గా గెలుపు పట్ల మైసిగండి మైసమ్మ దేవాలయం లో మొక్కులు చెల్లించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారిని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జయ ప్రకాష్ , సర్పంచ్ లు గోరటి శ్రీనివాస్ , పత్య నాయక్ , ఉప సర్పంచ్ సురేందర్ , కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్ , ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య , లక్ష్మణ్ నాయక్ , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బ్యూటిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

నవ తెలంగాణ వెల్దండ

కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో యువవిభాగం వారిచే ఉచిత బ్యూటిషన్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సమితి కన్వీనర్ లక్ష్మణ్ బాపు మంగళవారం తెలిపారు. శిబిరంలో బ్యూటిషన్ పై 45 రోజులపాటు ఉచిత శిక్షణతోపాటు భోజన సౌకర్యం కల్పించబడుతుందన్నారు. పదవతరగతి పాసై ఉండి 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న మహిళలు పదవ తరగతి మెమో జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ , రెండు పాస్ ఫోటోలతో ఎవరు 5 వ తేదీ లోగా కల్వకుర్తి పట్టణంలోని సత్యసాయి సేవా మందిరంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. కులయిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని చదివినయం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

యసగి రైతుబంధు వెంటనే విడుదల చేయాలి..

- టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కడారి కృష్ణయ్య యాదవ్..

నవ తెలంగాణ వెల్దండ



ఈ యసగి రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కడారి కృష్ణయ్య యాదవ్ అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో వ్యవసాయ అధికారులతో పంటల నమోదు చేయించి సాగు చేసే భూములకు రైతుబంధు ఇవ్వాలని ఆయన అన్నారు . రైతుబంధుకు 5 ఎకరాలు లిమిట్ కాకుండా ఎంత విస్తీర్ణం సాగు చేస్తే అంత విస్తీర్ణ భూమికి రైతుబంధు ఇవ్వాలని ఆయన కోరారు. యాసంగిలో మాజీ సీఎం కేసీఆర్ ఇస్తానన్న రైతుబంధును వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే 2 లక్షల రుణమాఫీ అమలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. కరెంటు సరఫరా లో జాప్యం జరుగుతుందని గతంలో మాదిరిగానే విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు పెడతమన్నా నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే తీర్చాలన్నారు. ఈ సమావేశంలో మర్రిగుంత తండా సర్పంచ్ శ్రీను నాయక్, కప్పగండ్ల రైతుబంధు అధ్యక్షుడు నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే పరిశీలన



నవ తెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మంగళవారం కార్యకర్తలకు తో కలిసి క్యాంప కార్యాలయాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు ఉండాలని ఏలాంటి అసౌకార్యాలు లేకుండా చూసుకోవాలని అన్నారు త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కా రాజు కోటయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రెండవ వార్షికోత్సవం

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలోని ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య కేంద్రం హైదరాబాద్ వారి ప్రాథమిక కంటి పరీక్ష కేంద్రంలో రంగినేని కమలమ్మ అండ్ రంగినేని రఘుపతిరావు కంటి పరీక్ష కేంద్రం) లో ఘనంగా రెండవ వార్షికోత్సవం నిర్వహించారు. గత రెండు సంవత్సరాలలో 4923 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, మిద్దె రామకృష్ణ, శరత్, శాంతయ్య, కే. రాజు, వెంకటయ్య, శివకుమార్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉల్పరాలో దుప్పట్ల పంపిణీ

నవ తెలంగాణ -వంగూరు



వంగూరు మండలంలోని ఉల్పల గ్రామంలో పసుల కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంతో తన కుమారులైన శ్యాంసుందర్ రెడ్డి హనుమంత్ రెడ్డి ముందుకు వచ్చి చలి ఎక్కువగా ఉన్నది గుర్తించి ప్రతి ఇంటికి ఒక దుప్పటి చొప్పున అందజేశారు. కొందరు ఎంత ఉన్న దానం చేసే గుణం ఉండదని వారు చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్ రాజు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

కూలీల అడ్డలో హెచ్ఐవి టెస్ట్ క్యాంప్.

నవతెలంగాణ- అచ్చంపేట

పట్టణంలోని కూలీల అడ్డ దగ్గర మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి టెస్ట్ క్యాంపు నిర్వహించారు. 26 మంది రక్త పరీక్షలు చేశారు. అందరికీ నెగిటివ్ వచ్చినట్లు హెల్త్ కౌన్సిలర్ పద్మ తెలిపారు. హెచ్ఐవి వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. కార్యక్రమంలో నిర్మల ,రజిత, అసినా తదితరులు ఉన్నారు.



జన్మదిన వేడుకలో జెడ్పి చైర్ పర్సన్ హాజరు

నవతెలంగాణ- ధరూర్



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని చింతరేవుల సురేష్ అన్న కూతురు 2వ జన్మదిన సందర్భంగా వారి స్వగృహం వద్ద వేడుకలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరైన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి,తిమోతి, జమ్మిచేడు ఆనంద్, వెంకటేష్, నల్లారెడ్డి,పోస్ట్ వెంకటన్న, లక్ష్మణ,శ్రీను, నూర్,రాము,రాజేంద్ర, తహేర్,జగదీష్,అమరేష్,నరిసింహులు తదితరులు ఉన్నారు

పట్టాదారుల పుస్తకాలు పంపిణీ

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని చిన్నపోర్ల గ్రామ శివారులో పటా లేని భూమిని గాత 40 సంవత్సరాలుగా పైగా సాగు చేస్తున్నారు కానీ వారికి పటా లేదు , కలెక్టర్, ప్రభుత్వ అధి కారులతో మాట్లాడి ఎంజూాయంఎంట్ సర్వే చేపించి గాత అక్టోబర్ లో ప్రాసెసింగ్ నీ ఆడించడం జరిగింది నేడు వారికి పట్టాదారుల పాస్ బుక్ ను అందించడం జరిగింది దాదాపు మొత్తం 55 ఎకరాలు భూమిని 84 మందికి పట్ట పాస్ పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డిపాల్గొన్నారు



రాజీ మార్గమే రాజ మార్గం : ఎస్సై

నవ తెలంగాణ- నర్వ



ప్రజలు వివిధ రకాల సమస్యలపై కక్ష సాధింపు లతో పాటు ఎలాంటి తగాదాలకు కు వెళ్ళకుండా రాజీ మార్గంలో వెళ్ళి సమస్యలు పరిష్కరించు కొని రాజ మార్గాన్ని అనుసరించాలని ఎస్సై సి కురుమయ్య సూచించారు.ఈ నెల 30న జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు.మంగళవారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ రాజీ పడదగ్గ క్రిమినల్,సివిల్ కేసులతో పాటు,భూ తగాదా,చిట్ ఫండ్,రోడ్డు ప్రమాదాలు, వివాహ,కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులు,డ్రంకన్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ తదితర కేసులను పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు. వివాదాలు అనేవి జీవిత కాలం కొనసాగుతాయని,జీవితంలో వివిధ కేసులతో న్యాయ స్థానాల చుట్టూ తిరుగుతూ,డబ్బు,సమయం వృద్ధా చేసుకుంటూ మనస్తాపంతో భయంభయంగా గడపడం కంటే లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడి కేసులను రాజీ మార్గాన పరిష్కరించుకోని ప్రశాంత జీవనం కొనసాగించాలన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలి :ఎస్ఐ



నవ తెలంగాణ- ఊట్కూర్

జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వసంత అన్నారు. మంగళవారం మక్తల్ టౌన్ లోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా పోలీస్ కళాబృందం వారు జాతరలో ముందస్తు దొంగతనాలు జరుగకుండా, భక్తులు అప్రమత్తంగా ఉండాలని, తమ విలువైన వస్తువులు సెల్ ఫోన్లు, బంగారు ఆభరణాలు, పర్సులు, బ్యాగులు, తదితర వస్తువులు దొంగతనాలు కాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వసంత మాట్లాడుతూ జాతరకొచ్చిన భక్తులు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు నేరాలు జరగకుండా జాగ్రత్త పడాలని తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. అలాగే జాతరలో చిన్న పిల్లలు, పెద్దలు తప్పిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అలాగే ఎవరైనా జాతర లో అనుమానాస్పదంగా ఉంటే దగ్గర్ లోని పోలీసు వారికి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవ తెలంగాణ- గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని , గట్టు మండల ఎంపీడీవో చెన్నయ్య లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.

బిజ్వార్‌లో ఘనంగా అంజన్న స్వామి బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలిసిన శ్రీ వ్యాసరాయల మహర్షిచే ప్రతిష్ఠించిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో అంజన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు స్వామివారికి ఆలయ పూజారి నరసింహచారి జోషిచే అభిషేకం, పుష్పాలంకరణ, తమలపాకుల సేవతో పాటు స్వామివారిని ప్రత్యేక వస్త్రాలు, ఆభరణాలతో అలంకరించారు. ,నైవేద్యం, మహా మంగళ హారతితో తో పాటు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య గౌడ్, అరుణ, గుడిసె శేఖర్, రాజప్ప, రామాంజనేయులు, దొరోల్ల కృష్ణయ్య, చంద్రశేఖర్ రెడ్డి, అశోక్ గౌడ్, నిమ్మకాయల హనుమంతు, తిరుపతి, శివారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెట్ బాల్ జట్ల ఎంపిక

నవతెలంగాణ -ధన్వాడ

ఈనెల 27న కొండాపూర్ గిరిజన పాఠశాలలో బాలుర జడ్.పి.హెచ్.ఎస్ మరికల్ పాఠశాలలో బాలికల జూనియర్ అండర్ 19 ఇయర్స్ నారాయణపేట జిల్లా నెట్ బాల్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి అంజలి తెలిపారు. పాల్గొనదలచిన వారు సంబంధిత పాఠశాలలో సాయంత్రం 3 గంటలకు ఆధార్ కార్డు తో పాటు నివేదించాలని తెలిపారు. మిగతా వివరాలకు 9985979007 సంప్రదించగలరు.

తప్పని తిప్పలు..!

- పేరుకు మాత్రమే సీసీఐ కొనుగోళ్లు
- నిబంధనలు గాలికీ..
- ఇబ్బందుల్లో పత్తి రైతులు
- ఉన్నతాధికారులు స్పందించాలని రైతుల వేడుకోలు



అరుగాలం కష్టించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు తప్పడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించిన. అది పేరుకు మాత్రమే గానీ పూర్తిస్థాయిలో అమలు కాని దుస్థితి ఏర్పడింది. 2023 సంవత్సరంలో వర్షాలు లేక రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేసిన పంట ఎండిపోయి చేతికందిన కొద్దిపాటిగా పండిన పంటలను అమ్ముకుంటే నష్టాలే మిగులుతున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -ఉండవల్లి

అలంపూర్ నియోజకవర్గం లోని ఉండవల్లి మండలంలోని భారత పత్తి సమస్త ద్వారా నేరుగా రైతు నుంచి పత్తి కొనుగోలు చేస్తోంది. ప్రభుత్వ నిబంధనలు అడ్డుపెట్టి రైతులను ఇబ్బందుల పాలు చేస్తుందని రైతులు పురుషోత్తం మద్దిలేటి తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ ద్వారా పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూనే రైతుకు మాత్రం తీరని అన్యాయం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారత పత్తి సమస్త ద్వారా గ్రేడ్ వన్ పత్తి కి రూ. 7020 కొనుగోలు చేస్తామని తెలిపారు. నాసిరకం చిన్న గింజ పుచ్చు కలరు నాణ్యత ప్రమాణాలతో రైతులను మోసగిస్తూ తరుగుదల పేరుతో 20 కేజీల నుంచి 50 కేజీల వరకు తరుగుదల తీస్తూ రైతులను నష్టాలు పాలు



చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సీసీఐ దగ్గర దోపిడీ జరుగుతుందని, పంట దిగుబడులు పూర్తిస్థాయిలో రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులను కాపాడాల్సింది పోయి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

నియోజకవర్గంలో పత్తి సాగు వివరాలు..

అలంపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోనూ పత్తి సాగు చేసిన వివరాలు. అల్లంపూర్ మండలంలో 697 మంది రైతుల 1545 విస్తీర్ణం సాగైనట్లు ఇటిక్యాల మండలంలో 7359 మంది రైతులు 16,873 ఎకరాల విస్తీర్ణం, మనపాడు మండలంలో 6115 మంది రైతులు 1376 ఎకరాలు, ఉండవల్లి మండలంలో 3318 మంది రైతులు ఏడు వేల 918 ఎకరాలు, అయిజ మండలంలో 9 990 మంది రైతులు 21779 ఎకరాలు, రాజోలి మండలంలో 35371 మంది రైతులు 67,87 ఎకరాలు, వడ్డేపల్లి మండలంలో 7436 మంది రైతులు 16,577 ఎకరాల్లో సాగైనట్లు అధికారుల రికార్డులు బట్టి వెల్లడించారు. ఎకరానికి నాలుగు నుంచి మూడు క్వింటాలు చొప్పున బోర్లు బావుల దగ్గరలో నీటి వసతులు ఉన్న పొలాల్లో 8 నుంచి 6 కింటాల వరకు దిగుబడి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఆశించిన మేరకు.. వర్షాలు కురియక పోవడంతో పత్తి పంట సాగుకు పెట్టుబడులు భారీగా పెట్టినప్పటికీ దిగుబడులకు తోడు గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టాల పాలవుతున్న దుస్థితి ఏర్పడిందన రైతులు పేర్కొంటున్నారు.

అధికారులు చెప్పిందే వేదం..

అధికారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తే ఈ సమస్య ఉండేది కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారత పత్తి సంస్థ కొనుగోలు విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, గిట్టుబాటు ధర కల్పించకుండా ఇష్టానుసారంగా ధరలు వేస్తూ. రైతులను దోపిడీ చేస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. నాణ్యత, తరుగుదల పేరుతో కోత విధిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, తమ సమస్యలను ఎవరికీ చెప్పుకోవాలో తెలియక వచ్చిన ధరకే విక్రయించే పరిస్థితి దాపురిస్తోందని , చేసేది లేకా పలువురు రైతులు గత్యంతరం లేక దళారులను ఆశ్రయించి అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

సీసీఐ కన్నా.. ప్రైవేట్ వ్యక్తులే మేలు..

కేంద్రప్రభుత్వం పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకుంటున్నట్లు గొప్పలు చెప్పుకోవడం తప్పా.. ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదని, అందుకు ఉండవల్లిలోని భారత పత్తి సంస్థ నిదర్శనం. ప్రైవేటు వ్యక్తులు , దళారులే మేలని దళా రులకు పత్తిని విక్రయించుకుంటున్నట్లు రైతులు పేర్కొన్నారు.

కలెక్టర్ స్పందించాలి..

భారత పత్తి సంస్థ కొనుగోలు ద్వారా జరుగుతున్న క్రయవిక్రయాలపై జోగులాంబ గద్వాల కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు కోరుతున్నారు. దిగుబడి లేక నష్టాల పాలవుతున్న రైతులను సీసీఐ ద్వారా కొనుగోలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇష్టానుసారంగా కొనుగోళ్లు..

సీసీఐ అధికారులు ఇష్టానుసారంగా కొనుగోలు చేస్తున్నారు. ఏడు ఎకరాల్లో పత్తి సాగు చేశా. సీసీఐ ద్వారా అమ్మేందుకు వస్తే కింద పోసి పరిశీలిస్తున్నరు. నాణ్యత లేదని, నాసిరకం పత్తి అని , దీన్ని కొనుగోలు చేయమని పేర్కొన్నారు.చాలామంది రైతులు పత్తిని అమ్ముకోలేక ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ విషయమై అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

- పురుషోత్తం ,రైతు, పొత్తులపాడు గ్రామం.



ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం ఐ.డి .ఓ.సి. సమావేశం హాల్ నందు ప్రజా పాలన కార్యక్రమం అమలుకు రూపొందించవలసిన ప్రణాళిక పై సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ మాట్లాడుతూ డిసెంబర్ 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు చేపట్టనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజల చెంతకు తీసుకువెళ్లేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని అధికారులకు సూచించారు. , మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామసభ నిర్వహణపై డప్పు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇంచార్జి లను ఏర్పాటు చేయాలని, గ్రామ సభలలో ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేయాలి, కౌంటర్లలో ఎవరు విధులు నిర్వహించాలని మొదలు కొని ప్రతి అంశం ప్రణాళిక బద్ధంగా జరిగేలా చూడాలని, సంబంధిత సిబ్బందికి ముందస్తుగానే విధులు అప్పగిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ను ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేయాలన్నారు. చిన్న గ్రామ పంచాయతి లో ఉదయం సమావేశం, పెద్ద గ్రామ పంచాయతి లో ఉదయం ,మధ్యాహ్నం రెండు సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ప్రభుత్వమే ప్రజలకు అందజేస్తుందని, ప్రజా పాలన పై ప్రతి గ్రామంలో మున్సిపల్ వార్డులలో విస్తృత ప్రచారం చేపట్టాలని ఒకరోజు ముందుగా టామ్ టామ్ చేయించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామ సభలు జరిగే ప్రాంతంలో హెల్త్ క్యాంపులు, త్రాగు నీరు, టెంట్లు, కౌంటర్ ల కోసం టేబుల్స్ , స్టేషనరి, బారికేడ్లు, ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద క్యూలైన్ విధానం పాటించేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్, అడిషనల్ ఎస్ పి రవి, ఆర్.డి.ఓ చంద్రకళ, ఎస్ డి సి సుబ్రహ్మణ్యం, జెడ్పి సీ.ఈ.ఓ కాంతమ్మ , ఎంపీడీఓలు, అన్ని మండలాల తాసిల్దారులు, జిల్లా అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండగ వేడుకల్లో ఎమ్మెల్యే హాజరు

నవతెలంగాణ- ధరూర్



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని మార్లబీడు గ్రామంలో ఎంబి చర్చి నందు క్రిస్మస్ పండగ సందర్భంగా క్రిస్మస్ వేడుకలల్లో భాగంగా లోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కటింగ్ చేసి పాస్టర్ కి కేకు ను తిని పించి ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎమ్మెల్యే కి నాయ కులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు..అనంతరం ధరూర్ మండలం కేంద్రంలో ధరూర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.వై రామన్న గారి ఆహ్వానం మేరకు వారి నివాసం లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి హాజరైన ఎమ్మెలే చే కేక్ కటింగ్ చేసి తినిపించి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కి బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామన్న కుటుంబ సభ్యులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారుఅనంతరం విందు వేడుకలలో పాల్గొని ఎమ్మెల్యే నాయకులు, కార్యకర్తలు తో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రపంచ దేశాలలో ప్రతి ఒక్కరూ జరుపుకునే పండగ క్రిస్మస్ పండగ ని తెలిపారు. నిస్సహాయుల పట్ల కరుణ, అవధులులేని త్యాగం, శాంతియుత జీవనం.. క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నతమైన సందేశాలు ఇవి. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలోనే నడిపిస్తాయి.ఈ క్రిస్మస్ పర్వదినాన్ని క్రీస్తు పుట్టిన సంవత్సరం నుండి ప్రజ లందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా ఆ ప్రభువును కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జెడ్పిటిసిలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభాకర్, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ మహబూబ్ , ఎంపీటీసీ దౌలన్న, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విక్రమ్ సింహారెడ్డి, అజమ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు , రాఘవేంద్ర రెడ్డి, ఆనంద్ రెడ్డి, నవీన్ రెడ్డి, నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

28నుంచి ప్రజా పాలన

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించే ప్రజా పాలన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, ఈనెల 28 మేడపల్లి ఉదయం దేవరపల్లి మధ్యాహ్నం, 29 న గుంటి పల్లి,తూంపల్లి, 30 న కతేపల్లి, బాలకృష్ణపూర్ ,31,1, సెలవు దినాలుగా ప్రకటించారు. 2 జనవరి 2024 ,మొట్లంపల్లి, రేచింతల ,3,న పిన్నించర్ల,జూరాల ,4 న మూలమల్ల,ఆరేపల్లి, 5 న తిపుడం పల్లి, లో గ్రామ పాలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సంబదిత అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల తాసిల్దార్ రాజు, టీం లీడర్ గా వ్యవహరించనున్నారు.

ఎమ్మెల్యేకు ఘన సన్మానం



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ను డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు తాజా మాజీ ఎమ్మెల్యే కు వినతి పత్రాలు సమర్పించిన తమ యొక్క డిమాండ్లను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా నూతన ప్రభుత్వంలో డీలర్ల కమిషన్లను పెంచి డీలర్లకు హెల్త్ కార్డులు మంజూరుచేయాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి అధిష్టానంతో మాట్లాడి మీ యొక్క సమస్యల పరిష్కారానికి ధనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరీ శరణప్ప, అశోక్ ఇంగ్లే, యస్. శంకర్ రెడ్డి, సుండికే అబ్దుల్ గఫూర్, సి.బన్నప్ప, జి. కృష్ణ, వి. నారాయణ, సలోమి, అశోక్, సర్వరాజ్ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి దర్శించుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ సతీమణి



నవ తెలంగాణ ఊట్కూర్

మక్తల్ పట్టణ కేంద్రంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సతీమణి పడమటి ఆంజనేయ స్వామి వారి ని ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు .స్వామిని దర్శించుకున్న రజిని సాయి చంద్ మక్తల్ పట్టణంలో జరిగిన పడమటి ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవం లో భాగంగా స్వామిని రజిని సాయి చంద్ ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు

సెల్‌ఫోన్ దొంగిలించిన యువకున్ని పట్టుకుని పోలీసులకు అప్పగింత



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలోని కూరగాయ మార్కెట్లో మంగళవారం కొత్లపురం గ్రామానికి చెందిన మన్మోహన్ సెల్‌ఫోన్ దొంగిలించిన యువకున్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గత మంగళవారం రోజు కూడా 10 సెల్ ఫోన్లు దొంగిలించబడ్డాయని ప్రజలు తెలిపారు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణ పేట

బుధవారం | డిసెంబర్ 27,2023 | www.navatelangana.com

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి శైలజ తృతీయ వర్ధంతి

నవతెలంగాణ-మర్పల్లి

కోట్ మార్పల్లిలో మంగళవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణీ శైలజ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో తదితరులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై అట్రాసిటి కేసు ?

- అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడిపై కూడా కేసు నమోదు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై అట్రాసిటి కేసు నమోదయిట్లు సమాచారం. ఆయనతో పాటు అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సైతం కేసు నమోదు చేసినట్లు తెలుస్తుంది. మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడిపై కూడా కేసు నమోదయినట్లు సమాచారం. ఈ కేసును ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అప్పుడు జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యూసఫ్ పై పలు ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనకు మున్సిపాలిటీ చైర్పర్సన్ సీటు ఇస్తానని చెప్పి తన మామ కప్పరి లక్ష్మయ్య వద్ద రూ.3 కోట్లు డిమాండ్ డిమాండ్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాంతో మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డికి తన మామ కప్పరి లక్ష్మయ్య రూ2.5కోట్లు తీసుకుని ఐదేళ్ల వరకు చైర్ పర్సన్ పదవికి ఇబ్బందులు పెట్టబోమని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తమూ తక్కువ కులం వారమని ఎప్పుడు గౌరవించేవారు కాదని, మాజీ ఎమ్మెల్యే తన కుమారుడు, పలువురు కౌన్సిలర్లు కలిసి మానసికంగా ఇబ్బందులకు గురిచేసేవారని, ఓ ఫిర్యాదులో పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యేకు ప్రతి నెల రూ.5 లక్షలు ఇవ్వాలని బెదిరించేవారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చైర్పర్సన్ కప్పరి స్రవంతిని ఆరు నెలలు సెలవు పెట్టుకోవాలని ఇబ్బందులకు గురిచేసారని లేదంటే సస్పెండ్ చేస్తామని అప్పటి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ సైతం ఇబ్బందులకు గురిచేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చైర్ పర్సన్ స్రవంతి ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, అతని తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్, మున్సిపాలిటీ కమీషనర్ యూసుఫ్లపై క్రైం నెంబర్. 574/2023 యూ/ఎస్ 3 (1) (ఆర్) (ఎస్) ఆఫ్ ఎస్సీ, ఎస్టీ పేఓఏ ఆక్ట్, ఐపీసీ 504,506ల క్రింద కేసు నమోదు చేసారు. కేసు దర్యాప్తులో ఉన్నట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

రేపటి నుంచి గ్రామాల్లో ప్రజాపాలన

- ఎంపీడీవో విజయలక్ష్మి

నవతెలంగాణ-యాచారం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం గ్రామాలలో రేపటి నుంచి జరుగుతుందని ఎంపీడీవో విజయలక్ష్మి మంగళవారం ప్రకటనలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం 6 గ్యారంటీల పథకాలను అమలు చేసేందుకు ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని గుర్తు చేశారు. నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామాలలో ప్రజాపాలన కొనసాగుతుందని వివరించారు. 28న మొదటగా ధర్మన్నగూడ, చిన్న తుండ్ల, గడ్డమల్లయ్యగూడ, గున్‌గల్, 29న చౌదర్పల్లి, యాచారం, చింతపట్ల, మొండి గౌరెల్లి, 30న అయ్యవారి గూడ, నందివనపర్తి, కేసి తండా, మంతన్‌గౌరెల్లి, జనవరి 2వ తేదీన మాల్, నల్లవెల్లి, తక్కళ్లపల్లి తండా, తమ్మలోనిగూడ, 3న నానక్‌నగర్, తాడిపర్తి, కొత్తపల్లి, తక్కళ్లపల్లి, 4న కుర్మిద్ద, సింగారం, మల్కీజ్ గూడ, మేడిపల్లి గ్రామాల చొప్పున ప్రజాపాలన జరుగుతుందని ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమం సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరై ప్రజాపాలనను జయప్రదం చేయాలని ఎంపీడీవో తెలియజేశారు.

నేడు ప్రభుత్వ పథకాలపై సమీక్షా సమావేశం

- ఆర్డీఓ శ్రీనివాస్ రావు




నవతెలంగాణ-తాండూరు

తాండూరు పట్టణ కేంద్రంలోని హ్యాపీగా కార్యాలయంలో ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం ఉన్నట్లు తాండూరు ఆర్డీవో శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంపై సమావేశం ఉంటుందన్నారు. ఈ సమావేశం మధ్యాహ్నం 2 గంటలకు తాండూరు ఆర్డీఓ కార్యాలయంలో ఉందని తెలియజేశారు. నియోజకవర్గ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్, ఎంపీటీసీలు, హాజరు కానున్నట్లు తెలియజేశారు. ఈ సమీక్షా సమావేశానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి రానున్నట్లు తెలిపారు . ప్రభుత్వం అమలు చేయబోయే ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులకు ఎలా అందించాలనే అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని తెలియజేశారు.

ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి హెూం మినిస్టర్ పదవిని ఇవ్వాలి

- జైబీమ్ యూత్ ఇండియా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నడిమి దొడ్డి శ్రీనివాస్



నవతెలంగాణ-వికారాబాద్ రూరల్

ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి హెూం మినిస్టర్ పదవిని ఇవ్వాని జైబీమ్ యూత్ ఇండియా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నడిమి దొడ్డి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఎక్కువ జనాభా కలిగిన ఎస్సీ సామాజికవర్గ ప్రజలు ఓటు వేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంని అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి సీట్ విషయంలో దళితులకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యంత పవర్‌ఫుల్ పదవి రాష్ట్ర హెూం మినిస్టర్ పదవిని కూడా 'మీ దగ్గర పెట్టుకోవడం సిగ్గు చేటు, దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని తెలిపారు. ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రభుత్వం ఎస్సీలకు హెూం మంత్రి పదవి ఇవ్వలేదని వివరించారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ దగ్గరున్న హెూం మినిస్టర్ పదవిని ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి కేటాయించాలని జైబీమ్ యూత్ రాష్ట్ర కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

అన్ని వర్గాల సమస్యలనూ పరిష్కరించేది ఎర్రజెండానే

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య
- ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తుర్కయంజాల్

దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించే శక్తి ఎర్రజెండాకు మాత్రమే ఉన్నదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు తుర్కయంజాల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఓరుగంటి యాదయ్య హాజరై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సం దర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ..దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరిం చే శక్తి ఎర్రజెండాకు మాత్రమే ఉన్నదన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ వా ని దోపిడీకి వ్యతిరేకంగా పుట్టిన జెండానే ఎర్రజెండా అని అన్నారు. డిసెంబర్ 26, 1925లో కాన్పూర్లో ఏర్పడిన భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) భారత స్వతంత్ర పోరాటంలో కీలక భూమిక పోషించిందన్నారు. స్వతంత్ర అనంతరం ఆర్థిక అసమానతలు తగ్గించాలని, కార్మికుల హక్కుల కో సం, భూమికోసం, భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. దేశంలో అనేక ప్రభుత్వ పరిశ్రమలను ఏర్పాటు చేయడం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. దేశ ప్రజల ఐక్యత కోసం, దేశ ప్రజల మధ్యన చీలికలు తీసుకొస్తున్న మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా నికరంగా, నిబద్ధతతో పోరాడిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాంకు వ్యతిరేకంగా పోరాడి 4000 మంది కార్యకర్తలను కమ్యూనిస్టు పార్టీ ప్రాణత్యాగం చేసిందన్నారు. తెలంగాణ ప్రజలకు 10 లక్షల ఎకరా లను పంచిన చరిత్రఎర్ర జెండాది మాత్రమే అని అన్నారు. ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేది ఎర్రజెండానే అని అన్నారు. భవిష్యత్తులో కూడా అన్ని వర్గాల ప్రజల సమస్యల పరి ష్కారం కోసం పోరాటం చేస్తామని ఓరుగంటి అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యు లు పి.శివకుమార్‌గౌడ్, కాటం రాజు, అనురాధ, విజయ, పల్లపు శివకుమార్, భాస్కర్, సుందరమ్మ, ఆనంద్, గువ్వల రాజు, ప్రవీణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించింది కమ్యూనిస్టులే

- తాండూరులో సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- పార్టీ జెండాను ఎగరవేసిన విజయలక్ష్మి పండిత్



నవతెలంగాణ-తాండూరు

కమ్యూనిస్టులు స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని సీపీఐ నాయకురాలు విజయలక్ష్మి పండిత్ అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణ కేంద్రంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె సీపీఐ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..భగత్ సింగ్‌ని ఉరితీసే ముందు కూడా లెనిన్ పుస్తకాన్ని చదివి ఉరికంబాన్ని ఎక్కడాని, కమ్యూనిస్టులు తమ ప్రాణ త్యాగం చేసి,ఈ దేశం కోసం ఇక్కడి ప్రజల కోసం, నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. ఆరోజు నుండి నేటి దాకా పేద ప్రజల పక్షాన, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలు, ప్రతి ఒక్కరి కోసం ఈ పార్టీ దీని ప్రజా సంఘాలు పోరాటం చేస్తూనే ఉందని ఆమె తెలిపారు. భారతదేశానికి స్వాతం త్రం వచ్చినా కూడా తెలంగాణ మాత్రం నిజాం రజాకార్ల చేతుల్లోనే ఉందని, ఆ రాచరిక పాలన పోవాలని తెలంగాణ సాయుధ పోరాటం సీపీఐ పార్టీ ఈ తెలంగాణ ప్రాంతంలో కొనసాగించిందన్నారు.10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, 4000 మంది కమ్యూనిస్టులు తన రక్త తర్పడంతో ఈ ప్రాంతాన్ని దొరలు, జాకీర్దారులు, జమిందార్ల నుండి కాపాడారని, భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం అనే నినాదంతో ఊరూరా మహిళలు, బరిసెలు, కొడవళ్ళు, తుపాకులు చేతపట్టి పోరాటం చేశారని, రావి నారాయణరెడ్డి, మగ్దూం మొయుద్దీన్ నాయకత్వంలో ఈ నేల విముక్తి చెందిందన్నారు. యూపీఏ 1లో కమ్యూనిస్టుల పాత్రతో, సమాచార హక్కు చట్టం(ఇన్ఫర్మేషన్ యాక్ట్) ఉపాధి హామీ పథకం ఇలాంటి చట్టాలను తీసుకురావడం జరిగిందని ఆమె గుర్తుచేశారు. ఈ విధంగా అనేకా, అనేక పోరాటాలు చేసి ఎన్నో హక్కులను, చట్టాలను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో కూడా పేదల ప్రజల కోసం, కార్మికుల కోసం, మహిళల కోసం, ఎన్నో పోరాటాలు నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మునీర్ అహ్మద్, దస్తప్ప, నసీమా, లుక్మాన్, నర్సింలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ ఎదుట ఘోర రోడ్డు ప్రమాదం

- యువకుడు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు
- ఒకరి పరిస్థితి విషమం
- ఫంక్షన్ హాల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో నిత్యం ప్రమాదాలు
- ఫంక్షన్ హాల్ ఎదుట భారీ గేట్లు ఏర్పాటు చేయకపోవడం



నవతెలంగాణ-యాచారం

ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ముందు సోమవారం రాత్రి చోటు చేసుకుంది. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన బర్త్ డే ఫంక్షన్ డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ బర్త్ డే ఫంక్షన్ కోసం వచ్చిన కట్టెల నాని (18) తండ్రి యాదయ్య, కట్టెల సన్నీ (17) తండ్రి యాదయ్య, అతని స్నేహితుడు వి మనోహర్ (16) తండ్రి దేవయ్య కలిసి డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బర్త్డే వేడుకల్లో పాల్గొన్నారు. సోమవారం రాత్రి ఈ వేడుకలను ముగించుకొని (టీఎస్ 07జేప 0361) పల్సర్ ద్విచక్ర వాహనంపై తిరిగి మొండి గౌరెల్లిలో ఇంటికి వెళుతుండగా డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ ముందు అతివేగంగా వస్తున్న ఇనోవా (ఏపీ 28 డి 28 9) గల వాహనం డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంతో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనా దారుడు కట్టెల నాని అక్కడికక్కడే మృతి చెందగా, సన్నీ, మనోహర్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు 108 ద్వారా చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఓవైసీ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన నాని మృతదేయాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని మార్చురీకి తరలించారు. డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ముందు ఎన్ని ప్రమాదాలు జరుగుతున్న నిర్వాహకులు మాత్రం భారీ గేట్లు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి కారణమని పలువురు విమర్శిస్తున్నారు. గతంలో డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ముందు ఎన్ని ప్రమాదాలు జరిగినా నిర్వాహకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా డిఎస్ఆర్ ఫంక్షన్ హాలు నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చేనేత హస్త కళలను కాపాడుకోవాలి







- మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్
- చేనేత హస్తకళా ప్రదర్శన ప్రారంభం

నవతెలంగాణ-తాండూరు

చేనేత హస్త కళలను కాపాడుకోవాలని తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ తాటికొండ స్వప్న పరిమల్ అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో చేనేత హస్తకళ ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత హస్తకాలను కాపాడేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చేనేత హస్త కళాకారులను కాపాడుకునేందుకు వారు తయారు చేసిన హస్త కళాఖండాలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. చేనేత హస్తకాల ప్రదర్శనలో కుటుంబానికి కావాల్సిన వివిధ రకాల వస్తువులు చేనేత హస్తకళ ప్రదర్శనలో ఉంచడం జరిగింది అన్నారు. ఈ అవకాశాన్ని తాండూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చేనేత హస్త కళాకారులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత హస్తకాల ప్రదర్శన నిర్వాహకులు పవన్ కుమార్ మోడీ తదితరులు పాల్గొన్నారు.

మానసిక, శారీరక ఉల్లాసానికి క్రీడలు అవసరం



- నోములలో ఎన్‌పీఎల్-4 ముగింపు
- విజేతలకు బహుమతులు ప్రదానం
- కాంగ్రెస్ ఇబ్రాహీంపట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ఎంపీటీసీ పల్లాటి జయనందం

నవతెలంగాణ-మంచాల

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ ఇబ్రాహీం పట్నం నియోజకవర్గ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ పల్లాటి జయనందములు అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని నోముల గ్రామంలో కసరమొని రాజేష్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్‌పిఎల్ - 4 క్రికెట్ క్రీడోత్సవాల ముగింపు సభ జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వారు మీడియాతో మాటాడుతూ క్రీడలు శారీరక, మానిసిక ఉల్లాసంతో పాటు, క్రీడా నైపుణ్యం,క్రీడా స్ఫూర్తి, యువకుల. మధ్య స్నేహ బావం పెంపొందిస్తాయని అన్నారు. ఈ క్రీడల్లో మొదటి బహుమతి సూపర్‌కింగ్స్, రెడవ బహుమతి సన్ రైజర్స్ టీంలు కైవసం చేసుకోగా వారికి బహుమతులు ప్రదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం వెంకటేష్ గౌడ్,పల్లాటి జంగయ్య, ఎంపల్ల తిరుమల్ రెడ్డి, పల్లాటి రవీందర్, మాదరమొని హరీష్, ఐతరాజు రాజు, సాయి, శివ, క్రీడా కారులు తదితరులు ఉన్నారు..

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి శైలజ తృతీయ వర్ధంతి

- నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి

నవతెలంగాణ-ధారూర్

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి గడ్డం శైలజ తృతీయ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల రఘువీర్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అనిల్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు



మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం



- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ఎమ్మెల్యేకు ఫార్మా బాధిత రైతుల కృతజ్ఞతలు
- మర్యాదపూర్వకంగా కలిసిన నాలుగు గ్రామాల రైతులు

నవతెలంగాణ-యాచారం

ఫార్మాసిటీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి, నానక్ నగర్, తాడిపర్తి, కుర్మిద్ద ఫార్మా బాధిత రైతులు తొర్రూర్‌లో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఫార్మాసిటీని రద్దు చేసినందుకు ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి బాధిత రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీ వద్దు వ్యవసాయ ముద్దు అన్న నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఫార్మా బాధిత రైతులను ఎన్నో ఇబ్బందుల గురిచేసి కేసులు బనాయించి జైల్లో పెట్టిందని గుర్తు చేశారు. రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేసి మర్యాద ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యానికి గురిచేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఫార్మాసిటీని రద్దు చేశారని గుర్తు చేశారు. ఎన్నడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే పని చేయబోదని వివరించారు. ఫార్మా కంపెనీలకు బదులు మెగా టౌన్ షిప్పు ఏర్పాటు చేస్తామనడం శుభపరిణామమని ఎమ్మెల్యే రంగారెడ్డి పేర్కొన్నారు. ఎల్లప్పుడూ కాంగ్రెస్ రైతులకు అండగా ఉంటుం దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బందే రాజశేఖర్ రెడ్డి, దోస రమేష్, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఫార్మా సిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు శ్రీకాంత్ నాయక్, కానమోని గణేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధనరాజ్, నాలుగు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.